# వందనాలు వందనాలు గురువర్యా !

పల్లవి : వందనాలు వందనాలు గురువర్యా !
అభినందనాల చందనాలు గురువర్యా ! ..వంద..

చరణం: మంచి విద్య చెప్పి
మంచి బుద్ధి నేర్పి ..మంచి..
విద్యార్థుల కలలను
నిజము చేయ సంకల్పించి
యథాశక్తి తోడ్పడితివి గురువర్యా
మా తల్లి తండ్రి నీవేలే గురువర్యా ..2.. ..వంద..

చరణం: ఆటలెన్నో నేర్పి
పాటలెన్నో నేర్పి ..ఆట..
ఆసక్తిగ విద్యార్థులు
బడికి రాగ ప్రోత్సహించి
అహరహము కృషి చేస్తివి గురువర్యా
నీకు ఇంక ఎవరు సాటి గురువర్యా ..2.. ..వంద..

చరణం: రాతలెన్నో దిద్ది
నీతులెన్నో తెల్పి ..రాత..
జీవితాన ఎదుగుటకు
జీవన విలువలు తెలిపి
నిరతము శ్రమ పడుతుంటివి గురువర్యా
నీ ఋణమేల తీర్చుకుందుము గురువర్యా..2.. ..వంద..

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com